# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 131 గుంటూరు, బుధవారం 21- 01 - 2026 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## కర్ణాటక డీజీపీ సస్పెండ్



**జనవరి 20 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కర్ణాటకలోని డీజీపీ స్థాయి అధికారి కె.రామచంద్రరావు పలువురు మహిళలతో అసభ్యంగా ప్రవర్తించిన వీడియోలు బయటపడటం దుమారం రేపింది. దీనిపై దర్యాప్తు చేపట్టిన అక్కడి ప్రభుత్వం తాజాగా చర్యలు తీసుకుంది. రామచంద్రరావును సస్పెండ్ చేసింది. ఈమేరకు సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసింది. రామచంద్రరావు ప్రభుత్వ ఉద్యోగిగా రూల్స్ ఉల్లంఘించారని అందులో పేర్కొంది. ఇది ప్రభుత్వానికి సైతం ఇబ్బందిగా మారినట్లు చెప్పింది. అందుకే ఆయన్ని సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన చేసింది. సస్పెన్షన్ సమయంలో ప్రభుత్వ పర్మిషన్ లేకుండా రామచంద్రరావు హెడ్‌క్వార్టర్స్ నుంచి బయటికి వెళ్లొద్దని ఆదేశాలు జారీ చేసింది.

## మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు..
## నితిన్ నబీన్ నా బాస్ అంటూ..



**జనవరి 20 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నితిన్ నబీన్ సిన్హాపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. నబీన్ తనకిప్పుడు బాస్ అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఒక సాధారణ కార్యకర్త అని చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'భారతీయ జనతా పార్టీలో సాధారణ కార్యకర్త కూడా జాతీయ అధ్యక్షుడు కాగలరు. దేశ సేవ, ప్రజా సేవ లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పని చేస్తున్నారు. గతంలో అద్వాణీ, వెంకయ్యనాయుడు నేతృత్వంలో ఘన విజయాలు సాధించాం. బీజేపీ కార్యకర్తను

2లో

## పేదలు ఆకలితో చావాలా?

**రాయ్‌బరేలీ, జనవరి 20 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంఎన్‌ఆర్‌జీఈఏ) రద్దు చేయడం ద్వారా పేదలు ఆకలితో చనిపోవాలని ప్రధాని మోదీ కోరుకుంటున్నారని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ విమర్శించారు. పేదల కంటే బ్యూరోక్రాట్లకే ఆయన ప్రాధాన్యమిస్తున్నారని ధ్వజమెత్తారు. యూపీలో తన సొంత నియోజకవర్గం పర్యటనలో భాగంగా మంగళవారం ఆయన యూత్ స్పోర్ట్స్ అకాడమీ నిర్వహిస్తున్న రాయ్‌బరేలీ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో తీసుకొచ్చిన జీ-రామ్-జీ చట్టానికి గాంధీజీ పేరు తొలగించడాన్ని తప్పుబట్టారు. 'ఆర్థిక జవాబుదారీతనంతో నిరుద్యోగ గ్రామీణులకు కనీస వేతనం అందించడం ఉపాధి చట్టం ఉద్దేశం. కానీ ఇది మోదీకి ఇష్టం లేదు. అధికారాన్ని కేంద్రీకరించి..



2లో

## ఏపీలో ఆర్‌ఎంజడ్ సంస్థ
### రూ.లక్ష కోట్ల పెట్టుబడులు..



**ఇంటర్నెట్ డెస్క్, జనవరి20** ఏపీలో ఆర్‌ఎంజడ్ గ్రూప్రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. దావోస్‌లో మంత్రి లోకేశ్ సమక్షంలో ఆర్‌ఎంజడ్ ప్రకటన విడుదల చేసింది. ఈ రోజు దావోస్‌లో ఆర్‌ఎంజడ్ చైర్మన్ మనోజ్ మెండాతో మంత్రి లోకేశ్ జరిపిన చర్చలు ఫలప్రదం అయ్యాయి. విశాఖపట్నం కాపులుప్పాడ ఫేజ్-1 ఐటీ పార్క్‌లో సుమారు 50 ఎకరాల్లో 10 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో +జజ పార్క్‌ను అభివృద్ధి చేయడానికి ఆర్‌ఎంజడ్ గ్రూప్ అంగీకారం తెలిపింది. దావోస్‌లో జరిగిన 2026 వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఆర్‌ఎంజడ్ చైర్మన్ మనోజ్ మెండా ఈ వ్యూహాత్మక పెట్టుబడి భాగస్వామ్యంపై ప్రకటన విడుదల చేశారు. ఏపీ వ్యాప్తంగా పెద్ద ఎత్తున మిక్స్ డ్ యూజ్, డిజిటల్, పారిశ్రామిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించామని వ్యాఖ్యానించారు. రాయలసీమ ప్రాంతంలో పారిశ్రామిక, లాజిస్టిక్స్ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తానే, విశాఖపట్నాన్ని నెక్స్ట్ జెన్ మిక్స్డ్ యూజ్, డిజిటల్ మౌలిక సదుపాయాల కేంద్రంగా మార్చాలనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా ఆర్‌ఎంజడ్ పెట్టుబడులు పెడుతోందని తెలిపారు. విశాఖపట్నం ప్రాంతంలో దశలవారీగా 1 గిగావాట్ వరకు లక్ష్య సామర్థ్యంతో హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు కూడా ఆర్‌ఎంజడ్ గ్రూప్ ప్రణాళికలు సిద్ధం చేసిందని వెల్లడించారు. దీనికి విశాఖపట్నం ప్రాంతంలో సుమారు 500 నుంచి 700 ఎకరాల భూమి అవసరమని చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ నెక్స్ట్ జెన్ డిజిటల్, ఏఐ వర్క్ లోడ్‌కు మద్దతుగా ఉంటుందని తెలిపారు.

2లో



## పెట్టుబడులే లక్ష్యంగా

**ఇంటర్నెట్ డెస్క్, జనవరి20:** ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటన కొనసాగుతోంది. రెండో రోజు పర్యటనలో పలువురు పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఏపీకి కావాల్సిన పెట్టుబడులపై సీఎం సుదీర్ఘంగా చర్చించారు. పెట్టుబడుల సాధన, ఏపీ బ్రాండింగ్, రాష్ట్రంలోని వనరులను వివరించేలా ప్రపంచ ఆర్థిక సదస్సుకు ముఖ్యమంత్రి బృందం హాజరైంది. వివిధ జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులతో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. ఏపీలో అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలను తెలుసుకునేందుకు పలువురు పారిశ్రామిక వేత్తలు ఆసక్తికనబరిచారు. గూగుల్ ఏఐ డేటా సెంటర్, గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ వంటి పెట్టుబడులతో ప్రపంచ ఆర్థిక సదస్సులో విశాఖపట్నం, కాకినాడ చర్చనీయాంశంగా మారాయి. వివిధ దేశాల్లో రంగాల వారీగా అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలను సీఎం చంద్రబాబు అధ్యయనం చేస్తున్నారు. ఏపీలో అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు, తెచ్చిన పాలసీలను పారిశ్రామిక వేత్తలకు సీఎం వివరించారు.

**దావోస్ మ్యాన్ సీఎం చంద్రబాబు.. ఈరోస్ సీఈఓ కిషోర్ ఉల్లా ప్రశంసలు...**

1998 నుంచి చంద్రబాబు దావోస్‌కు వస్తున్న విషయాన్ని పలువురు పారిశ్రామిక వేత్తలు ప్రస్తావించారు. దావోస్ మ్యాన్ అంటూ సీఎం చంద్రబాబును తన సహచరులకు ఈరోస్ సీఈఓ కిషోర్ ఉల్లా పరిచయం చేశారు. గతేడాది దావోస్ పర్యటనతో ఏపీలో రూ. 2.36 లక్షల కోట్ల పెట్టుబడులు సాకారమయ్యాయనే అంశంపై భారతదేశం నుంచి వచ్చిన వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులతో చర్చించారు. వివిధ రంగాల్లోని 20 ప్రాజెక్టుల ద్వారా సుమారు రూ. 2.36 లక్షల కోట్ల పెట్టుబడులను గతేడాది కూటమి ప్రభుత్వం రాబట్టిందని సీఎం గుర్తుచేశారు. ఐటీ రంగంలో దాదాపు రూ. 1.36 లక్షల కోట్లు, స్టీల్ రంగంలో సుమారు రూ. 62 వేల కోట్లు వచ్చాయని స్పష్టం చేశారు. ఇంధన రంగంలో దాదాపు రూ.23 వేల కోట్లు, ఎలక్ట్రానిక్స్ రంగంలో సుమారు రూ. 9 వేల కోట్లు వచ్చాయని తెలిపారు. డిఫెన్స్-ఎయిరో స్పేస్ రంగంలో రూ.2 వేల కోట్లు, ఇన్ఫ్రా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రూ. 4 వేల కోట్లు వచ్చాయని వెల్లడించారు. ఏపీలో వివిధ సంస్థలు ఇప్పటికే మొదలుపెట్టిన ప్రాజెక్టులను మరింత విస్తరించేలా పలువురు పారిశ్రామిక వేత్తలతో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సంప్రదింపులు జరుపుతున్నారు.

**గూగుల్, ఐబీఎం ప్రతినిధులతో సీఎం భేటీ...**

గూగుల్, ఐబీఎం వంటి కీలక సంస్థలకు చెందిన ప్రతినిధులతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. అమరావతిలో క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఐబీఎం ప్రతినిధులకు సీఎం ప్రతిపాదించారు. ఐబీఎం భాగస్వామ్యంతో అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటు చేసేలా ఇప్పటికే ఏపీ ఒప్పందం చేసుకుందని ప్రస్తావించారు. ఏపీలో 10 లక్షల మందికి ఏఐ, క్వాంటం, సైబర్ సెక్యూర్టీపై నైపుణ్య

2లో

## పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు
### ఏపీలో గ్రీన్ కవర్ ప్రాజెక్టు యాక్షన్ ప్లాన్ ఉగాది నుంచి అమలు,

**జనవరి 20 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉగాది నుంచి రాష్ట్రవ్యాప్తంగా సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఉగాది నుంచి గ్రీన్ కవర్ ప్రాజెక్టు పనులు చేపట్టాలని పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రాన్ని 50 శాతం పచ్చదనంతో నింపే గ్రీన్ కవర్ ప్రాజెక్టులో అన్ని శాఖలు భాగస్వామ్యం తీసుకోవాలని పవన్ కళ్యాణ్ సూచించారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా అన్ని శాఖలు ఉగాదిలోపు ప్రణాళికలు సిద్ధం చేసుకుని.. ఉగాది నుంచి గ్రీన్ కవర్ యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. వెలగపూడిలోని సచివాలయంలో అటవీశాఖ సహా వివిధ శాఖల అధిపతులు, ఉన్నతాధికారులతో పవన్ కళ్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక సూచనలు చేశారు.

పరిశ్రమల శాఖ కాలుష్యాన్ని నియంత్రించే మొక్కలు నాటేందుకు, తీర ప్రాంతాల్లో పెనుగాలులు, ఉప్పు నీటిని తట్టుకునే మొక్కల పెంపకానికి సిద్ధం కావాలని పవన్ కళ్యాణ్ సూచించారు. గ్రీన్ కవర్, గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టుల్లో స్వజాతి వృక్ష జాతులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. 2047 నాటికి రాష్ట్రం మొత్తం భూభాగంలో 50 శాతం పచ్చదనంతో నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నా మన్న పవన్ కళ్యాణ్.. అందు కోసం 32.60 లక్షల ఎకరాల్లో మొక్కలు నాటాలన్నారు. ఈ లక్ష్యంలో



2లో

## మరో బాంబు పేల్చిన ట్రంప్



2లో

## మహిళా కానిస్టేబుల్‌ను
### అభినందించిన హో ంమంత్రి అనిత

**అమరావతి, జనవరి20** మహిళా కానిస్టేబుల్ జయశాంతికి ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత అభినందనలు తెలిపారు. కాకినాడలోని కెనాల్ రోడ్డులో గత శనివారం భారీ ట్రాఫిక్ జామ్ అవ్వగా.. దానిని కానిస్టేబుల్ జయశాంతి క్లియర్ చేశారు. ఈ వ్యవహారంపై హోంమంత్రి అనిత స్పందిస్తూ.. ఆమెకు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు.

2లో



# మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు.. నితిన్ నబీన్ నా బాస్ అంటూ..

అనిపించుకోవటమే నాకు గర్వకారణం. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలి' అని అన్నారు. కాగా, నితిన్ నబీన్ సిన్హా జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మంగళవారం మొదటి సారి పార్టీ కార్యకర్తలతో మాట్లాడారు. పార్టీ కార్యకర్తలందరికీ తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రధాని మోదీపై ప్రశంసల జల్లులు కురిపించారు. ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని మోదీ నిరంతరంగా దేశం కోసం పాటు పడుతున్న తీరును సాధారణ కార్యకర్తలుగా తాము గమనిస్తూనే ఉన్నామని అన్నారు. నితిన్ నబీన్ సిన్హా ప్రతి పక్షాలపై కూడా తీవ్ర స్థాయిలో విమర్శలు సైతం గుప్పించారు. తమిళనాడు ప్రభుత్వం తిరుప్పరన్కుంద్రం కొండపై కార్తీగై దీపం పండుగ జరగకుండా ఆపడాన్ని ఆయన తప్పుబట్టారు.

# పేదలు ఆకలితో చావాలా?

బ్యూరోక్రాట్లకు అప్పగించి.. పేదలు ఆకలితో చావాలని ఆయన కోరుకుంటున్నారు' అని దుయ్యబట్టారు.

# ఏపీలో ఆర్ఎంజడ్ సంస్థ రూ.లక్ష కోట్ల పెట్టుబడులు..

స్థిరత్వం, గ్రీన్ పవర్ ఇంటిగ్రేషన్‌కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. రాయలసీమలో టేకులోడు వద్ద ఆర్ఎంజడ్ గ్రూప్ సుమారు 1,000 ఎకరాల్లో పారిశ్రామిక, లాజిస్టిక్స్ పార్క్‌ను అభివృద్ధి చేయడానికి ప్రతిపాదన చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో పారిశ్రామిక తయారీ, గిడ్డంగులు, లాజిస్టిక్స్ కార్యకలాపాలను అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాజెక్టులన్నింటిపై కలిపి రాబోయే ఐదేళ్లలో ఆర్ఎంజడ్ సంస్థ సుమారు 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతున్నట్లు వివరించారు. దీని ద్వారా ఐటీ, డేటా సెంటర్లు, పారిశ్రామిక, లాజిస్టిక్స్ రంగాల్లో సుమారు లక్ష మందికి ఉపాధి లభిస్తోందని వెల్లడించారు. సింగిల్ విండో విధానం ద్వారా కాలపరిమితులతో కూడిన అనుమతులు కావాలని చెప్పుకొచ్చారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై ఏపీ ప్రభుత్వం తమ కమిట్‌మెంట్‌ను మరోసారి స్పష్టం చేసిందని మనోజ్ మెండా పేర్కొన్నారు.

# మహిళా కానిస్టేబుల్‌ను అభినందించిన హో ంమంత్రి అనిత

ప్రజలకు మరింత నమ్మకం...జయశాంతి లాంటి పోలీసుల వల్ల ప్రజలకు మరింత నమ్మకం పెరిగిందని మంత్రి అనిత తెలిపారు. జయశాంతి కుటుంబం యోగక్షేమాలను కూడా అడిగి తెలుసుకున్నారు అనిత. ఈ క్రమంలో తాను హోంమంత్రిని కలుస్తానని జయశాంతి చెప్పారు. త్వరలోనే కలుద్దామని హోం మంత్రి చెప్పారు. ఈ సంఘటన మహిళా పోలీసుల సాహసాన్ని, విధి నిర్వహణలో వారి పాత్రను ప్రదర్శించే ఒక మంచి ఉదాహరణగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు. బిడ్డను చంకనెత్తుకుని..కాకినాడలోని కెనాల్ రోడ్డులో శనివారం సాయంత్రం భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. సామర్లకోట వద్ద ఓ లారీ సాంకేతిక సమస్య కారణంగా రైల్వే గేట్ సమీపంలో రోడ్డు మధ్యలో నిలిచిపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో సుమారు ఐదారు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఈ సమయంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి రంగంపేటకు చెందిన మహిళా కానిస్టేబుల్ జయశాంతి విధి నిర్వహణలో లేకపోయినా తన బిడ్డను చంకనెత్తుకుని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

# జొన్నతాళి రోడ్డును నెల రోజుల్లో పూర్తి చేయాలి: ఎమ్మెల్యే ఏలూరి

**రూ.20 లక్షలతో బొడ్రాయి--మార్టూరు రోడ్డు మంజూరు: ఎమ్మెల్యే ఏలూరి**



**మార్టూరు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** జొన్నతాళి గ్రామంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను నెల రోజుల లోపు పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం జొన్నతాళిలో పర్యటించిన ఎమ్మెల్యే ఏలూరి నూతనంగా మంజూరైన రోడ్డు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ప్రజలకు దీర్ఘకాలంగా ఉపయోగపడేలా పనులు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రూ.20 లక్షల వ్యయంతో బొడ్రాయి నుంచి మార్టూరు వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. ఈ రోడ్డు పూర్తయితే గ్రామస్తుల రాకపోకలకు మరింత సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.

అనంతరం జొన్నతాళి గ్రామానికి చెందిన కొండ్రగుంట వెంకట్రావును ఎమ్మెల్యే ఏలూరి పరామర్శించారు. అలాగే ద్రోణాదులకు చెందిన విభిన్న ప్రతిభవంతుల అధ్యక్షుడు అశోక్?ను పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెట్టుబడులే లక్ష్యంగా సీఎం చంద్రబాబు దావోస్ టూర్.. హైలెట్స్ ఇవే..

శిక్షణ ఇవ్వాలని ఐబీఎం ప్రతినిధులను ముఖ్యమంత్రి కోరారు.

పెట్టుబడుల సాధనలో నారా లోకేశ్ కీలక పాత్ర...

రా(ష్టానికి పెట్టుబడుల సాధనలో మంత్రి నారా లోకేశ్ కీలకంగా వ్యవహరించారు. రాష్ట్రంలో 10 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేలా ఆర్ఎంజెడ్ గ్రూప్ ప్రతినిధులతో లోకేశ్ సంప్రదింపులు జరపగా ఆర్ఎంజెడ్ గ్రూప్ అంగీకరించింది. విశాఖపట్నం, రాయలసీమ ప్రాంతాల్లో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టనుంది ఆర్ఎంజెడ్ గ్రూప్. జీసీసీలు, హైపర్ స్కేల్ డేటా సెంటర్, ఇండ(స్ట్రియల్, లాజిస్టిక్ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది ఆర్ఎంజెడ్ గ్రూప్. ఏపీలో పర్యటించేందుకు, పరిశ్రమలు స్థాపించేందుకు మరికొన్ని అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపించాయి. నేషన్ ఫస్ట్ అనే స్ఫూర్తితో పని చేస్తామని దావోస్‌లో ఇండియా లాంజ్ ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రకటించారు. గత ఏడాది దావోస్ పర్యటన సందర్భంగా జరిపిన సంప్రదింపులతో రూ.2.36 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయి. ప్రస్తుతం అవి గ్రౌండ్ అవుతున్నాయి.

# పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు

భాగంగా 2030 నాటికి 37 శాతం పచ్చదనం నింపాలన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 30 శాతం గ్రీనరి ఉండగా.. రాబోయే నాలుగేళ్లలో మరో 7 శాతం గ్రీనరీ పెంచాలని అధికారులకు సూచించారు. ఇందుకోసం 9 లక్షల హెక్టార్లలో చెట్లను నాటాలని.. ఈ యజ్ఞంలో అన్ని శాఖలు తమ వంతు భాగస్వామ్యం పోషించాల్సిందిగా పిలుపునిచ్చారు. జాతీయ రహదారుల తరహాలోనే రాష్ట్ర రహదారులకు ఇరువైపులా కూడా మొక్కలు నాటేలా చూడాలని పవన్ కళ్యాణ్ సూచించారు. గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టు కూడా గ్రీన్ కవర్ పెంపునకు సహాయపడుతుందని.. 970 ఎకరాల తీర ప్రాంతం వెంబడి 40 శాతం అటవీ శాఖ పరిధిలో ఉండగా, మిగిలిన భూభాగంలో ప్రాజెక్టుని ముందుకు తీసుకువెళ్లేందుకు అవసరమైన ప్రణాళికలు ఆయా శాఖలు సిద్ధం చేయాలని సూచించారు. తీర ప్రాంతం వెంబడి ఆయా వాతావరణ పరిస్థితులను తట్టుకునే మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలని.. పారిశ్రామిక కారిడార్లలో కాలుష్య నియంత్రణకు తోడ్పడే మొక్కలను పెంచాలని పవన్ కళ్యాణ్ సూచించారు.

రైతుల భూములు, కాలువలు, చెరువు గట్ల వెంబడి పండ్ల రకాల మొక్కలు నాటాలని, పర్యావరణానికి, ప్రజలకు ఉపయోగపడే స్వజాతి మొక్కలు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ పనుల కోసం అవసరమైన బడ్జెట్ కేటాయింపులపై సీఎం చంద్రబాబుతో చర్చిస్తామని.. అన్ని శాఖల ఉన్నతాధికారులు ఫిబ్రవరి 5వ తేదీన జరిగే తదుపరి సమావేశానికి పూర్తి స్థాయి ప్రణాళికలతో రావాలని పవన్ కళ్యాణ్ సూచించారు.

# మరో బాంబు పేల్చిన ట్రంప్

తాను ప్రతిపాదించిన 'గాజా శాంతి బోర్డు'లో చేరడానికి తిరస్కరించడంతో ఫ్రాన్స్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. దీంతో ఆ దేశం నుంచి దిగుమతి చేసుకునే వైన్, షాంపేన్‌లపై 200 శాతం టారీఫ్‌లు విధిస్తానని బెదిరింపులకు పాల్పడ్డారు. అంతేకాదు, గ్రీన్‌లాండ్ విషయంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ తనకు పంపిన ఒక ప్రైవేట్ సందేశాన్ని కూడా ట్రంప్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. అమెరికాను ఫ్రాన్స్ ఎగతాళి చేయడంతో ట్రంప్ ఈ తీవ్రమైన చర్యకు దిగారు. గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ ఎందుకు అంతగా ఆసక్తి చూపుతున్నారో అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ చెప్పిన కారణాలను ఫ్రాన్స్ ఎద్దేవా చేసింది.


"నేను వారి (ఫ్రాన్స్) వైన్, షాంపైన్‌లపై 200 శాతం సుంకాలు విధిస్తాను. అప్పుడు వాళ్లు చేరతారు. చేరకపోయినా పర్వాలేదు' అని బెదిరించారు. ఈ 'శాంతి మండలి' మొదట్లో గాజా పునర్నిర్మాణం కోసం ఉద్దేశించినప్పటికీ, దాని పరిధి కేవలం గాజాకే పరిమితం కాదని తెలుస్తోంది.

మెక్రాన్ పంపిన ప్రైవేట్ సందేశంలో.. ఇరాన్, సిరియా విషయాల్లో మేము ఏకీభవిస్తున్నామని, కానీ గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ చేస్తున్న పని తనకు అర్థం కాలేదని తెలిపారు. దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో ట్రంప్‌తో పాటు ఇతర +7 నేతలను కలవడానికి, అలాగే ఉక్రెయిన్, డెన్మార్క్, సిరియా, రష్యా ప్రతినిధులను ఆహ్వానించడానికి సిద్ధంగా ఉన్నానని మెక్రాన్ చెప్పారు. ట్రంప్ ప్రతిపాదించిన 'శాంతి మండలి'లో ఆహ్వానానికి ఫ్రాన్స్ సానుకూలంగా స్పందించలేదని ఏఎఫ్‌పీ వార్తా సంస్థ తెలిపింది. ఈ మండలి పరిధి గాజాకే పరిమితం కాదని పేర్కొంది.గ్రీన్‌లాండ్ విషయంలో ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలను ఫ్రాన్స్ ఎద్దేవా చేసింది. భవిష్యత్తులో రాబోయే ముప్పును నివారించడానికి ముందుగానే నష్టం కలిగించాలనే ఆలోచన సరికాదని వ్యాఖ్యానించింది. 'ఒకవేళ ఎప్పుడైనా నిప్పు అంటుకుంటే, అగ్నిమాపక సిబ్బంది జోక్యం చేసుకుంటారు.. కాబట్టి ఇప్పుడే ఇంటిని కాల్చేయడం మంచిది.. ఒకవేళ ఎప్పుడైనా షార్క్ దాడి చేస్తే అప్పుడు జోక్యం చేసుకుంటారు కాబట్టి ఇప్పుడు లైఫ్‌గార్డ్‌ను తినేయడం మంచిది.... ఒకవేళ ఎప్పుడైనా ప్రమాదం జరిగితే, నష్టం జరుగుతుంది.. కాబట్టి ఇప్పుడు కారును ఢీకొట్టడం మంచిది' అంటూ ఫ్రాన్స్ విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేసింది.చైనా, రష్యాల నుంచి భవిష్యత్తులో ముప్పు పొంచి ఉందని, అందుకే ట్రంప్ గ్రీన్‌లాండ్‌పై దృష్టి సారించారని బెస్సెంట్ సమర్థించారు. 'భవిష్యత్తులో ఆర్కిటిక్ కోసం ఈ పోరాటం నిజమైంది... మేము మాహామీలను కొనసాగిస్తాం. రష్యా నుంచి లేదా మరేదైనా ప్రాంతం నుంచి గ్రీన్‌లాండ్‌పై దాడి జరిగితే, మేము అందులో భాగమవుతాం' అని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలపై ఫ్రాన్స్ వ్యంగ్యంగా స్పందించింది.

# దుకాణాలలో విస్తృతంగా తనిఖీ నిర్వహించిన పోలీసులు.??




**పెద్దవడుగూరు, క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి 20 రిపోర్టర్ సి. రాము :** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు, గ్రామంలో నీ అంగల్లు, టీషాపులలో పెద్దవడుగూరు, సీఐ. రామసుబ్బయ్య, ఎసచవతీతీచ ఆంజనేయులు, విస్తృతంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, తదితర మత్తు పదార్థాల విక్రయాన్ని అరికట్టేందుకు జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది అని ఈ క్రమంలో మండల వ్యాప్తంగా దుకాణాలు, పెట్టీ షాపులు, అలాగే పాఠశాలలు, కళాశాలల




సమీపంలో విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించామని ఈ తనిఖీల సందర్భంగా గంజాయి, గంజాయి కలిగిన పదార్థాలు లేదా ఇతర నిషేధిత మత్తు పదార్థాలను విక్రయించినట్లు లేదా నిల్వ చేసినట్లు గుర్తించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ముఖ్యంగా విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని మత్తు పదార్థాల విక్రయం జరిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై నిరంతరం తనిఖీలు కొనసాగిస్తామని తెలిపారు. మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగంపై సమాచారం ఉన్న పక్షంలో సమీప పోలీస్ స్టేషన్?కు లేదా డయల్ 100 / 112 ద్వారా సమాచారం అందించాలని ప్రజలను పోలీసులు కోరారు. గంజాయి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# బాల్య వివాహాలు చేసి పిల్లల జీవితాలు పాడు చేయొద్దు మాధవి




**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** మైనార్టీ తీరని బాలికలకు వివాహాలు చేసి వారి జీవితాలు పాడు చేయవద్దని అట్టివారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని , బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను, దుష్పరిమానాలను వివరించిన 75 తాళ్లూరు అంగన్వాడి సూపర్వైజర్ వి . మాధవి . ఈ సందర్భంగా బాల్య వివాహ



ముక్త భారత్ 100 రోజుల కార్యక్రమం లో భాగంగా 75 తాళ్లూరు, రామాపురం గ్రామంలో నిర్వహించిన అవగాహన సదస్సులో మంగళవారం ఆమె మాట్లాడారు . పూజారులు, ఫాస్టర్స్, ఖాజి లకు బాల్య వివాహల వల్ల కలిగే నష్టాలను దుష్పరిణామాలను తెలియజేశారు . అమ్మాయి కి 18 సంవత్సరం, అబ్బాయి కి 21 సంవత్సరం లు నిండకుండా వివాహం చేయరాదని, వివాహం చేస్తే బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం శిక్షార్హులు అవుతారని చెప్పారు . ప్రతి ఒక్కళ్ళు సమాజంలో ఈ విషయంపై బాధ్యతగా వ్యవహరించాలని ఆమె అన్నారు . నియోజకవర్గంలో గాని, మండలంలో గాని, బాల్య వివాహాలు జరిగితే సంబంధిత అంగన్వాడి సిడిపిఓ కి కానీ, సూపర్వైజర్లు కానీ, టీచర్లు గానీ వెంటనే తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామపెద్దలు, తల్లులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ ను సత్కరించిన దండా నాగేంద్ర





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు ఆంధ్ర ప్రదేశ్ :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార శాఖ చీఫ్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన వజ్జా శ్రీనివాసరావు నీ మంగళవారం ఆయన కార్యాలయంలో కలిసి హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు దండా నాగేంద్ర సందర్భంగా దండా మాట్లాడుతూ శ్రీనివాస రావు గారు భవిష్యత్తులో మరెన్నో కీలక పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు

## పేదలను ఆదుకోవడమే వారి లక్ష్యం



**బిక్కవోలు క్రైం కౌంటర్ జనవరి 20** తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం కొమరిపాలెం గ్రామస్తులు పారిశ్రామిక వేత్త చింతా వీర రాఘవ రెడ్డి నిరుపేదలను ఆదుకొనే విషయం లో తండ్రి స్వర్గీయ పాండు రంగారెడ్డి బాటలో నడుస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. తన వ్యాపార కేంద్రం మురళి మోహన రైస్ మిల్లు ద్వారా ఎందరికో ఉపాధి కల్పిస్తూ అదే సమయం లో చుట్టు పక్కల గ్రామాలలో జరిగే భక్తి, సేవా కార్యక్రమంలకు సహాయం చేస్తూ తన దైనశైలిలో ముందుకు వెడుతున్నారు. బలభద్రపురం గ్రామం లోని కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ నిత్యం నిరుపేద వృద్ధులకు మూడు పూటలా అన్నదానం చేస్తూ ఎందరో ఆకలి తీరుస్తుంది. ఈ ట్రస్ట్ సేవా కార్యక్రమంలకు మురళి మోహన్ రైస్ ఇండస్ట్రీ ఎంతో సాయంగా నిలుస్తుంది అని ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి తెలిపారు. ఈ రోజు మురళి మోహన రైస్ ఇండస్ట్రీ అధినేత చింతా వీర రాఘవ రెడ్డి ట్రస్ట్ లోని పేదలకు అన్నదానం జరిపించి వారి ఆకలి తీర్చారు. ఈ అన్నదానం లో పాల్గొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని వీర రాఘవ రెడ్డి ని దీవించారు. ఎదుటి వారి ఆకలి బాధ గుర్తించే గుణం కొందరికే ఉంటుంది. అ గుణం ఉన్న వారు పేదవారి పాలిట దేవుడే.

## 20 లక్షల సిమెంట్ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** అమరావతి మండలం జూపూడి గ్రామంలోని బిసి కాలనిలో 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఎన్నారై మాగులూరి భాను ప్రకాష్ తో కలిసి మొన్న సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మంచినేని రాజా, చెవల శ్యాంబాబు, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## లాప్టాప్ లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రావణ్




**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గ :** తాడికొండ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో యూనిసెఫ్ , గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆంధ్రప్రదేశ్ వారి సహకారంతో కంప్యూటర్ దేదీ ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు డిజిటల్ నైపుణ్యం లో ప్రావీణ్యం పొందేందుకు సంబంధిత అధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ మహిళలకు లాప్టాప్ లు అందజేశారు

## పశు ఆరోగ్య శిబిరాల ద్వారా పశుగణ రంగానికి పూర్వ వైభవం

### - రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పశుగణ రంగమే బలమైన ఆధారం

### - కోనంకిలో పశు ఆరోగ్య శిబిరం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఏలూరి



**మార్టూరు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** పశుగణ రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. మంగళవారం మార్టూరు మండలం కోనంకి గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పశువుల ఆరోగ్య పరిరక్షణ, ఉత్పాదకత పెంపు, వ్యాధుల నియంత్రణ, పశుపోషణ ఖర్చుల తగ్గింపే లక్ష్యంగా జన్మభూమి తరహాలో రాష్ట్రవ్యాప్తంగా ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 19 నుంచి 31వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ శిబిరాలు కొనసాగుతున్నాయని, పశుపోషణ రైతులకు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న నేపథ్యంలో పశువుల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పశుపాలకులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం, వ్యాధులు రాకుండా ముందస్తు చికిత్సలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వివరించారు. శిబిరాల ద్వారా పశువులకు ఉచిత వైద్య సేవలు, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందుల పంపిణీతో పాటు శాస్త్రీయ పశు యాజమాన్యంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. పశుగణ రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారంగా నిలుస్తోందని, ముఖ్యంగా మహిళల జీవనోపాధికి ఈ రంగం కీలకమని అన్నారు. ఈ శిబిరాల్లో పశువైద్య చికిత్సలు, గర్భకోశ వ్యాధులకు చికిత్స, నట్టల నివారణ మందుల పంపిణీ, వ్యాధి నిరోధక టీకాలు, పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు మరియు శాస్త్రీయ పశు యాజమాన్యంపై అవగాహనా సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

లింగ నిర్ధారిత వీర్యనాళికలు -- ఉత్పాదకత పెంపు

లింగ నిర్ధారిత వీర్యనాళికల ద్వారా పెయ్య దూడల ఉత్పత్తిని పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, గోకులాల షెడ్లు, పశు బీమా వంటి పథకాలతో పశుపోషకులకు పూర్తి భరోసా కల్పిస్తున్నామని తెలిపారు.

కూటమి ప్రభుత్వంతో పశుగణ రంగానికి పునర్జీవనం....చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో జన్మభూమి కార్యక్రమాల ద్వారా పశు ఆరోగ్య శిబిరాలు పండగ వాతావరణంలో నిర్వహించేవారని ఎమ్మెల్యే ఏలూరి గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో పశుగణ రంగం పూర్తిగా నిర్వీర్యమైందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పశుగణ రంగానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ శిబిరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు., ఖాళీగా ఉన్న వెటర్నరీ డాక్టర్లు, సిబ్బంది నియామకంపై త్వరలోనే ముఖ్యమంత్రితో చర్చించి ప్రకటన చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ వెటర్నరీ యూనివర్సిటీ కాంపౌండ్ వాల్?ను త్వరలో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు 104 టోల్?ఫ్రీ నంబర్?కు కాల్ చేస్తే వైద్య సేవలు, 1962 టోల్?ఫ్రీ నంబర్?కు కాల్ చేస్తే పశువులకు వైద్యం అందించే అంబులెన్స్?లు గ్రామాలలో చేరుకుంటున్నాయన్నారు.

## రైతు సేవ కేంద్రం సిబ్బంది పనితీరును పరిశీలించిన గుత్తి ఎ.డి.ఎ.??



**పెద్దవడుగూరు, క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి 20 రిపోర్టర్ సి రాము** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు, మండలం పరిధిలో క్రిష్టిపాడు గ్రామంలో రైతు సేవా కేంద్రంలో సిబ్బంది పని తీరుపై ప గుత్తి, ఎడిఎ. ఎం.వెంకటరాముడు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పంట వేసిన ప్రతి రైతు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగినది అలాగే ప్రతి రైతు పంట వివరాలు ఇతరైన వివరాలు గురించి రైతు మొబైల్ అప్ డౌన్లోడ్ చేసుకోవాలని పంట వేసిన ప్రతి రైతు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బి.మునికృష్ణ,ఏఈఓ. సునీత, రైతు సేవా కేంద్రం సిబ్బంది సాయి ప్రసన్న, రేష్మ రైతులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేస్తుంది





**తిరుపతి** కూటమి ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేస్తుంది ఈ క్రమంలో క్షేత్రస్థాయి ప్రభుత్వంలో జరిగే జీవోల అమలు.పని తీరు ఎలా ఉందో తెలుసుకునేందుకు సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ సభ్యులుసత్తెనపల్లి శాసన సభ్యులు. శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు మంగళవారం తిరుపతి లో పర్యటించారు తిరుపతి సంబంధించి జిల్లా కలెక్టర్ గారు. మరియు వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని వారికి సూచించారు

## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించిన పోలీస్ సిబ్బంది.!!



**పెద్దవడుగూరు, జనవరి 20 క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ సి. రాము** పెద్దవడుగూరు, మండలంలోని లచ్చంపల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించినట్లు పెద్దవడుగూరు, పోలీసులు తెలియజేశారు. మంగళవారం సాయంత్రం ఎస్సై అంజినేయులు,సిబ్బందితోపాటు లక్షంపల్లి లో పర్యటించి గ్రామసభ నిర్వహించి ప్రజలకు సైబర్ నేరాలు, డయల్ 100, దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా భూమి సమస్యలు గట్టు సమస్యలు ఏవైనా ఉంటే చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలి గాని ఎవరైనా గొడవలు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. మట్కా, పేకాట ఇతర సాంఘిక కార్యకలాపాలపై పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని చెప్పడం జరిగింది.

## సతీష్ పుట్టినరోజున పేదల సంతోషం



**బిక్కవోలు క్రైం కౌంటర్ జనవరి 20.** తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం కొవ్వూరి సతీష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అభిమానులు, మిత్రులు, బంధువులు ఈ రోజు ఆయనను శుభాకాంక్షలు తో ముంచెత్తారు. జీవితం లో అనేక ఎత్తు పల్లాలు చూసిన సతీష్ ఒక ఆదర్శవంతమైన జీవితం సాగిస్తూ గ్రామంలో ప్రతీ అభివృద్ధి పనికి రాజకీయాలకు అతీతంగా సహాయ పడుతున్నారు. కష్టపడి ఉన్నత స్థానం కి చేరిన సతీష్ లో ఎక్కడా అ గర్వం కనపడదు. ఎదిగిన కొద్దీ ఒదగమని చెప్పే సామెత లా అయన ఎవరిముందు దర్పం ప్రదర్శించరు. డబ్బు సంపాదించడం ఒక వంతు ఐతే దానితో పాటు వినయం, దాత్రుత్వం పెంచుకోవడం విశేషం. బిక్కవోలు మండలం బలభద్రపురం లో గత 2500రోజులు గా నిత్య అన్నదానం చేస్తున్న కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ సేవా కార్యక్రమంలకు ముందు నుండి ఎంతో సాయంగా నిలుస్తున్న సతీష్ ట్రస్ట్ లో భోజనాలు చేస్తున్న వారికి 100క్యారేజ్ లు ఇవ్వడం, అనేక రోజులు అన్నదానం చేయడం విశేషం. ఈ రోజు పుట్టినరోజు సందర్భంగా అన్నదానం నిర్వహించి అందరికీ అయన ఆకలి తీర్చారు. పేదల ఆకలి ఒక పక్క, ఎందరికో తన వ్యాపారం ద్వారా సమున్నత స్థానం కల్పించడం, అభివృద్ధి పనులకు చేయూత నివ్వడం తో అయన అంటే గ్రామంలో ఒక ప్రత్యేక స్థానం లభించింది. పుట్టినరోజు సందర్భంగా కె అర్ కె ట్రస్ట్ తరపున చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి, మేడపాటి సత్యనారాయణ రెడ్డి, ఎల్ల బుచ్చి లింగం,, గుండపు యేసు, కనికెళ్ళ జయబాబు, , కొల్లి చిన్న, బోడా చిన్నరావు, నరాల సతీష్, పాంద్రింకి ప్రసాద్,, పాంద్రికి చిన్న, , తదితరులు సతీష్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు తన పుట్టినరోజు సందర్భంగా కె అర్ కె ట్రస్ట్ లో వృద్ధులు భోజనాలు చెయ్యడానికి టేబుల్స్ బహుమతిగా అయన చైర్మన్ కృష్ణా రెడ్డి కి అందించారు.

## పూర్తిగా ఒరిగిపోయిన విద్యుత్ స్తంభాలు



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం పాటిబండ్ల గ్రామానికి వెళ్లే రహదారిలో కరెంటు స్తంభాలు పూర్తిగా ఒంగిపోయి చెట్ల మీద పడిపోయి నేలను తాకుతున్నాయి అసలే ఈ కరెంటు స్తంభాల్లో త్రీ పేస్ అంటే డేంజర్ కరెంటు ప్రవహిస్తూ ఉంటుందని చెట్ల మీద పడిపోవటం వల్ల ఆ ప్రాంతాలకు గొర్రెలు గేదలు మనుషులు వెళితే ప్రమాదం పొంచి ఉ ండవచ్చని గ్రామ ప్రజలు మంగళవారం తెలియజేశారు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టవలసిందిగా వారు కోరారు

## ఐ హెచ్ఆర్ఎఫ్ ఎస్సీ సెల్ నంద్యాల జిల్లా వైస్ చైర్మన్ గా ఎస్ .మద్దిలేటి



**క్రైమ్ కౌంటర్ న్యూస్ : పాణ్యం** ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ఐహెచ్ఆర్ఎఫ్ నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ గా పాణ్యం మండలం మద్దూరు గ్రామానికి చెందిన శ్రీపతి మద్దిలేటి గారు ఎంపికయ్యారని

ఐ హెచ్ఆర్ఎఫ్ సంస్థ సెంట్రల్ కార్యాలయం న్యూఢిల్లీ నుండి నేషనల్ చైర్మన్ సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది కొంగర అనిల్ కుమార్ గారు ఉత్తర్వులు జారీ చేశారని సంస్థ నేషనల్ వైస్ చైర్మన్ ఆర్ కె. కంబగిరి స్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు శ్రీపతి మద్దిలేటి గారు పాణ్యం మండల వ్యాప్తంగా మద్దూరు గ్రామానికి సంబంధించి సర్పంచిగా సేవలందించారని మరియు మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులుగా ప్రజాసేవలో తమదైన శైలిలో ప్రజా సంక్షేమం కోసం కృషి చేశారని మాల మహానాడు సంఘాలలో కూడా అనేక సేవలు అందించారని ఆ సేవలను గుర్తించి మద్దిలేటి గారిని ఐ హెచ్ఆర్ఎఫ్ సంస్థ నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ గా నియమించినట్లు తెలిపారు

## సింహా లాంటి శ్రీధర్ కు ,వెన్నాకు పదవి లేకపోవటం బాధాకరం తెలుగు తమ్ముళ్లు





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా (స్పెషల్ కరస్పాండెంట్) :** కొమ్మలపాటి శ్రీధర్, వెన్న సాంబశివరెడ్డి తెలుగుదేశం పార్టీకి ఇద్దరూ సింహా లాంటి వాళ్లే. శ్రీధర్ , వెన్న ఇద్దరు హేమ హేమీలే .ఒకరు పది సంవత్సరాలు అభివృద్ధి ప్రదాతగా, ధర్మదాతగా, పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలకు పరిపాలన అందించిన నాయకుడు. మరొకరు 40 సంవత్సరాలు పెదకూరపాడు నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ పార్టీకి సేవలు చేస్తూ ఉన్న నాయకుడు . కొమ్మలపాటిని ఏ పదవి లేకుండా పక్కన పెట్టడం తెలుగు తమ్ముళ్లు అసలు జీర్ణించుకోలేకపోతున్నారు. చంద్రబాబు కొమ్మలపాటికి ఏదో ఒక రాష్ట్రస్థాయి పెద్ద పదవిచ్చి రేసులో ఉంచాలి గాని పక్కన పెట్టడం ఏంటని లోలోపల మదన పడుతున్నారు . ఎమ్మెల్సీ ఇచ్చిందాకా ఏదో ఒక మంచి పదవి ఇస్తే బాగుండేదే కదా తెలుగు తమ్ముళ్లు సంతోషపడేవారు అని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి, మరియు పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ సీనియర్ నాయకులు వెన్న సాంబశివరెడ్డికి తెలుగుదేశం పార్టీలో ప్రాముఖ్యత లేదా అని పల్నాడు జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు వెన్న అభిమానులు బహిరంగంగా ప్రజలు అంటున్నారు. పార్టీ కోసం ఆస్తుల్ని అన్నదమ్ముల్ని కూడా పోగొట్టుకొని పార్టీకి 40 సంవత్సరాల నుండి ఒక కార్యకర్తల సేవలు చేస్తున్న వెన్నకి తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఏ పదవి ఇవ్వకపోవడం పార్టీ కార్యకర్తలకు నాయకులకు బాధను కలిగిస్తున్న అంశం . అటు పల్నాడు జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీధర్ ను పక్కనపెట్టి ఏ పదవి లేకుండా, ఇటు వెన్నాలాంటి సీనియర్ నాయకులను పక్కనపెట్టి పార్టీ నష్టాన్ని చవి చూడవచ్చని కార్యకర్తలు నాయకులు అంటున్నారు ఇకనైనా చంద్రబాబు లోకేష్ బాబు సింహా లాంటి కొమ్మాలపాటి కి వెన్న సాంబశివరెడ్డి కి వెంటనే ఏదో ఒక పదవి ఇచ్చి గౌరవించి ప్రజా ఆదరణ పొందాలని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బహిరంగంగా కార్యకర్తలు నాయకులు సీనియర్లు మేధావులు పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కుటుంబ సీనియర్ సభ్యులు సైతం అంటున్నారు

## శిక్ష ముగిసి 3 ఏళ్లయినా పాకిస్తాన్ జైలులోనే భారత మత్స్యకారుడు..

### అనారోగ్యంతో అక్కడే మృతి



**జనవరి 20 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పాకిస్తాన్ జైళ్లలో భారతీయ మత్స్యకారుల దుస్థితికి నిదర్శనంగా మరో విషాదకర ఘటన వెలుగులోకి వచ్చింది. శికాలం ముగిసి 3 ఏళ్లు గడుస్తున్నా.. స్వదేశానికి తిరిగి రాలేక గుజరాత్‌కు చెందిన ఓ మత్స్యకారుడు కరాచీ జైలులోనే ప్రాణాలు విడిచాడు. పొరపాటున అంతర్జాతీయ సముద్ర సరిహద్దు దాటి పాకిస్తాన్ అధికారులకు చిక్కాడు. కరాచీలోని మలీర్ జైలులో జనవరి 16వ తేదీన మరణించాడు. గుజరాత్‌లోని గిర్ సోమనాథ్ జిల్లా ఉనాకు చెందిన వ్యక్తిగా భావిస్తున్న ఈ మత్స్యకారుడు.. గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది.

నిబంధనల ఉల్లంఘన

శాంతి కార్యకర్త జతిన్ దేశాయ్ వెల్లడించిన వివరాల ప్రకారం.. సదరు మత్స్యకారుడిని 2022లో పాక్ ఏజెన్సీలు బంధించాయి. అదే ఏడాది అతని శికాలం ముగిసింది. అతని జాతీయతను కూడా గుర్తించారు. 2008లో భారత్–పాక్ మధ్య జరిగిన కన్సులర్ యాక్సెస్ ఒప్పందం ప్రకారం.. జాతీయత ధృవీకరణ, జైలు శికాలం ముగిసిన ఒక నెలలోపు ఖైదీలను విడుదల చేయాల్సి ఉంటుంది. కానీ ఈ నిబంధనలు కేవలం కాగితాలకు మాత్రమే పరిమితం కావడంతో ఆ మత్స్యకారుడు గత 3 ఏళ్లుగా కరాచీ జైలులోనే మగ్గిపోయి చివరికి అక్కడే కన్నుమూశాడు.

ప్రస్తుతం కరాచీ జైలులో 198 మంది భారతీయ మత్స్యకారులు ఉండగా.. అందులో 160 మందికి పైగా శికాలం ఎప్పుడో ముగిసిపోయింది. వీరి విడుదల కోసం మత్స్యకారుల సంఘాలు గత నెలలోనే విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్ జైశంకర్‌కు లేఖ కూడా రాశాయి. జైళ్లలో మగ్గుతున్న వారి ఆరోగ్యం క్షీణిస్తోందని.. వారిని తక్షణమే స్వదేశానికి రప్పించాలని కోరాయి.

కుటుంబాల ఆవేదన సముద్రంలో సరిహద్దులు తెలియక పొరపాటున దారి తప్పి.. పాకిస్తాన్‌లోకి వెళ్లినందుకు ఏళ్ల తరబడి జైలు శిక్ష అనుభవించడం.. శిక్ష కాలం ముగిసినా విడుదల కాకపోవడంపై మత్స్యకార కుటుంబాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మరణించిన మత్స్యకారుడి భౌతిక కాయాన్ని భారత్‌కు రప్పించేందుకు ప్రస్తుతం ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ ఘటన జరిగిన తర్వాత అయినా.. కరాచీ జైలులో ఇలాంటి స్థితిలో ఉన్న మిగిలిన భారత మత్స్యకారులను వెనక్కి రప్పించాలని కోరుతున్నారు.

## కార్గిల్ తరహాలో జైషే ఉగ్రవాదుల బంకర్.. 12 వేల అడుగుల ఎత్తులో



**జనవరి 20 (క్రైమ్ కౌంటర్ న్యూస్):**జమ్మూ కాశ్మీర్?లోని కిష్త్వార్ జిల్లాల పర్వత ప్రాంతాల్లో ఉగ్రవాదుల మనుగడ సాగించేందుకు ఏర్పాటు చేసుకున్న పద్ధతులను చూసి భద్రతా బలగాలే ఆశ్చర్యపోతున్నాయి. సముద్ర మట్టానికి 12 వేల అడుగుల ఎత్తులో.. గడ్డకట్టే చలిలో కూడా నెలల తరబడి నివసించేలా జైషే మహ్మద్ ఉగ్రసంస్థకు చెందిన ముష్కరులు.. ఒక రహస్య కోటను నిర్మించుకున్నారు. రాళ్లు, కాంక్రీటుతో నిర్మించిన ఈ కార్గిల్ తరహా బంకర్?ను సోమవారం భద్రతా బలగాలు గుర్తించి.. పూర్తిగా ధ్వంసం చేశాయి. ఈ ఆపరేషన్?లో కొందరు ఉగ్రవాదులు పారిపోగా.. తప్పించుకున్న ఉగ్రవాదుల కోసం డ్రోన్లు, స్నిఫర్ డాగ్స్?తో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

బంకర్?లో దొరికిన నిల్వలు

చలికాలం మొత్తం బయటకు రాకుండా బంకర్ లోపలే గడిపేలా ఉగ్రవాదులు భారీగా ఆహార నిల్వలను సిద్ధం చేసుకున్నారు. బంకర్?ను సోదా చేయగా.. 50 మ్యాగీ ప్యాకెట్లు, 20 కిలోల బాస్మతి బియ్యం, 15 రకాల మసాలాలు, టమోటాలు, ఆలుగడ్డలు వంటి తాజా కూరగాయలు దొరికాయి. వంట గ్యాస్, పొయ్యి, గిన్నెలు, చలి కాచుకోవడానికి ఎండు కలపను కూడా ఉగ్రవాదులు అక్కడ పోగు చేసుకున్నట్లు భద్రతా బలగాల తనిఖీల్లో వెల్లడైంది.

ఆదివారం మధ్యాహ్నం ఆ బంకర్?ను గుర్తించిన భద్రతా బలగాలు దాన్ని చుట్టుముట్టిన సమయంలో జైషే మహ్మద్ ఉగ్రవాదులు ఒక్కసారిగా వారిపై గ్రెనేడ్లతో దాడి చేశారు. ఈ ఘటనలో మొత్తం 8 మంది సైనికులు గాయపడగా.. వారిలో ఉత్తరాఖండ్?కు చెందిన స్పెషల్ ఫోర్స్ పారాట్రూపర్ హవల్దార్ గజేంద్ర సింగ్ తీవ్రంగా గాయపడ్డారు. ఈ క్రమంలోనే ఆయనను చికిత్స కోసం తరలించగా.. ఆస్పత్రిలోనే సోమవారం వీరమరణం పొందారు. ఉగ్రవాదులు చీకటిని ఆసరాగా చేసుకుని పక్కనే ఉన్న దట్టమైన అడవుల్లోకి పారిపోయినట్లు సైన్యం తెలిపింది. పరారీలో ఉన్న ఉగ్రవాదులను ఏరివేసేందుకు సైనికులు.. ఆ ప్రాంతం మొత్తం జల్లెడ పడుతున్నారు.

లోకల్ నెట్?వర్క్ పై కన్ను

12 వేల అడుగుల ఎత్తులో అన్ని రకాల సదుపాయాలతో బంకర్ నిర్మించారంటే స్థానికుల సహకారం లేకుండా సాధ్యం కాదని భద్రతా సంస్థలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో నలుగురు స్థానికులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పాకిస్తాన్ మూలాలు ఉన్న జైషే మహ్మద్ ఉగ్ర సంస్థ కమాండర్లు సైఫుల్లా, ఆదిల్?లు ఆ ప్రాంతంలో నక్కి ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదులు ఎలాంటి దాడులకు పాల్పడకుండా సరిహద్దుల్లో ఆపరేషన్ త్రాషి–×ను భారత సైన్యం మరింత ముమ్మరం చేసింది.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.